# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................

విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ......................

తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

(**విద్యాప్రమాణాలు :** I. విషయావగాహన II. చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం III. సమాచారనైపుణ్యాలు IV. సామాజిక, సమకాలిక అంశాలపై ప్రతిస్పందించడం, ప్రశ్నించడం. V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన VI. ప్రశంస మరియు సున్నితత్వం)

**సూచన :** కింది ప్రశ్నలన్నింటికి జవాబు ఇవ్వండి.

---

I. 1. మాన చిత్రాల తయారీలో చిహ్నాల ఆవశ్యకతను వివరించండి.

2. ఆదిమానవులు వాడిన పనిముట్లకు, నేటి పనిముట్లకు గల తేడాలను తెలపండి.

3. గ్రామసభ సమావేశాలకు తక్కువ మంది హాజరు కావడానికి కారణాలు ఏమై ఉండవచ్చు?

4. డెల్టా ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువ. కారణాలు తెలపండి.

5. సరైన జవాబును సూచించే అక్షరాన్ని ఎదురుగా ఇవ్వబడిన బ్రాకెట్‌లో రాయండి.

ఎ) భూగర్భజలవనరులు పడిపోవడానికి కారణమైనవి ( )

1). చెరువులు 2). కాలువలు 3). బోరుబావులు

బి) కింది వానిలో వాణిజ్య పంట ( )

1). పత్తి 2). జొన్న 3) వరి

సి) ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ఆహార పంట ( )

1). మొక్కజొన్న 2). గోధుమ 3) వరి

డి) రైతులకు తక్కువ వడ్డీకి అప్పును ఇచ్చేది ( )

1) బ్యాంకులు 2). వడ్డీ వ్యాపారులు సి). మధ్యవర్తులు

II. కింది అంశాన్ని చదవండి.

**సమజీవనం** : "ఆదిమానవులు చిన్న సమూహాలుగా ఏర్పడి సంచార జీవనాన్ని గడిపే వారు. అప్పుడు స్త్రీ పురుషులంతా కలసిమెలసి వేటాడి ఆహారాన్ని సంపాదించుకునేవారు. ఆహార అన్వేషణలో స్త్రీలు, పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని చిన్న జంతువులను వేటాడి ఆహారాన్ని సంపాదించేవారు.

ఆనాటి వేటగాళ్ళు వేటాడిన ఆహారాన్ని తమ సమూహంలోని ప్రజలందరితో పంచుకునేవారు. మాంసం, చేపలు, పండ్లు, ఆకులు, దుంపలు మరియు అడవి ధాన్యాలను నిలువ చేసే వసతులు ఆనాటి మానవులకు ఉండేవి కావు. కానీ నేటి కాలంలో మనం తినే ధాన్యాలు, పప్పు దినుసులు త్వరగా చెడిపోవు. ఎందుకంటే వాటిని చెడిపోకుండా కాపాడే అనేక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. ఆది మానవులు తాము వేటాడిన, అడవిలో ఉచితంగా దొరికిన ఆహారాన్ని ఒకరికొకరు పంచుకోవడం వలన వారిలో ధనిక, పేద తేడాలు ఉండేవి కావు. ఒకరితో మరొకరు సమానంగా వ్యవహరించే వారు. అందరూ కలసి మెలసి చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను తీసుకునేవారు.

6. "ఆది మానవులలో ధనిక - పేద తేడాలు లేకపోవడానికి వారి సమజీవనం కారణం" వ్యాఖ్యానించండి.

III. 7. 13వ పాఠానికి సంబంధించి మీరు నిర్వహించిన క్రింది ప్రాజెక్టు పని ఆధారంగా మీకు తగిన గ్రేడు ఇవ్వబడుతుంది.

**ప్రాజెక్టు :** మీ వార్డు మెంబరుతో గానీ, గ్రామ సర్పంచ్‌తో గానీ మాట్లాడి వారు చేస్తున్న పనుల గురించి తెలుసుకుని ఒక పోస్టరులో రాసి తరగతి గదిలో ప్రదర్శించండి.

8.

| క్ర.సం. | అంశం | నేను | నా స్నేహితుడు | నా స్నేహితురాలు |
|---|---|---|---|---|
| 1 | ఆహారం | | | |
| 2 | దుస్తులు | | | |
| 3 | ఇల్లు | | | |
| 4 | మాతృభాష | | | |
| 5 | మతం | | | |
| 6 | పండుగలు | | | |
| 7 | ఇతరాలు | | | |

మీ స్నేహాన్ని కొనసాగించడానికి పై అంశాలలోని బేధాలు అవరోధమని మీరు భావిస్తున్నారా? మీరలా భావించడానికి / భావించకపోవడానికి కారణాలు తెలపండి.

IV.9. వడ్డీ వ్యాపారుల కంటే స్వయం సహాయక బృందం నుంచి అప్పు పొందడం ఎందువల్ల లాభదాయకం?

10. తుఫానులు, వరదల మూలంగా జరిగే నష్టాన్ని ఏ విధంగా తగ్గించగలము?

11. పోలీసు, న్యాయవ్యవస్థల ప్రమేయం లేకుండా పంచాయితీలలో న్యాయం చెప్పడం సరైనదేనా? వివరించండి.

V.12. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




ఆంధ్రప్రదేశ్-జిల్లాలు

ఎ) ఆంధ్రప్రదేశ్‌లోని అతి చిన్న జిల్లా ఏది?

బి) ఆంధ్రప్రదేశ్‌కు బంగాళాఖాతం ఏ దిక్కువ గలదు?

సి) ఆంధ్రప్రదేశ్ యొక్క సరిహద్దు రాష్ట్రములెన్ని?

డి) మీ జిల్లాతో సరిహద్దులను పంచుకుంటున్న జిల్లాల పేర్లు రాయండి.

13. మీ గ్రామ చిత్తు పటం గీసి, అందులో మీ పాఠశాలను గుర్తించండి

VI.14. "అశోకుడు విశిష్టపాలకుడు" అని ఎలా చెప్పగలవు?